ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 24 : ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. సీరోలు మండలం సీత్ల తండాకు చెందిన ఆంగోత్ లచ్చు వ్యవసాయ పెట్టుబడి కోసం బ్యాంకు నుంచి క్రాప్‌లోన్ రావడం లేదని, రుణం ఇప్పించాలని అర్జీ పెట్టుకున్నారు. తొర్రూరు మండలం నాంచారిమడూరు గ్రామానికి చెందిన బండారి వెంకటమల్లు రెవెన్యూ అధికారులు ఆస్తిని పేరు మార్చిడి చేయాలని పేర్కొన్నారు. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన మరికంటి రామయ్య ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని, ప్రభుత్వపరంగా సాయం అందించాలని కోరారు. కొత్తగూడ మండలానికి చెందిన నవీన్, కుమార్ పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యాలను కల్పించాలని పేర్కొన్నారు. రెవెన్యూ విభాగంలో 27, డీఆర్‌డీఏకు 05, డీపీవోకు 03, పంచాయతీరాజ్‌కు 10 అన్నీ కలిపి 84 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్, జడ్పీసీఈవో పురుషోత్తం, డీసీవో వెంకటేశ్వర్లు, డీపీవో హరిప్రసాద్, భీమ్లానాయక్, కిరణ్‌కుమార్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తొర్రూరు, మార్చి 24 : తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు శివారులో సోమవారం సాయంత్రం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి పరిశీలించారు. 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దయ్యాలబండతండాకు చెందిన వాంకుడోత్ నవీన్ ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్‌కు పంపి, వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బహిరంగ ప్రకటన
డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మరియు సూచనల మేరకు ఈ పత్రికా ప్రకటన జారీ చేయబడినది. తెలంగాణ అంతటా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్రాలు మరియు ఇతర వ్యవసాయ సామాగ్రి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కంపెనీ అయిన డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అంతర్గత ఆడిట్‌లో స్టాక్ కౌంట్స్‌లో కవర్ చేయబడని వ్యత్యాసాలు మరియు ఒకే వ్యక్తికి చెందిన అనధీకృత ఆర్థిక లావాదేవీలు కనుగొనబడినందున ఈ స్టేట్‌మెంట్ జారీ చేసినది.

జరిగిన అక్రమ లావాదేవీలకు సదరు వ్యక్తి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఒప్పుకున్నారు. కంపెనీతో పరిష్కారాలు రాజీకి ఏకీభవించారు. ఈ యొక్క పరిణామం కంపెనీ సమగ్రతకు, విలువలకు చిహ్నం కాదు.

డిబిల్ పారదర్శకత, చిత్తశుద్ధి మరియు మోసం కొరకు జీరో-టాలరెన్స్ పాలసీకి కట్టుబడి ఉంటుంది. సదరు కంపెనీ ఉద్యోగులు మరియు వినియోగదారుల మధ్య అనధీకృత లావాదేవీలు ఎలాంటి బాధ్యత వహించదు, దీనికి వారే బాధ్యులు. ఈ విషయం కంపెనీ పేరు ప్రతిష్టలు మరియు కార్యకలాపాలను ప్రభావితం చేయదు మరియు డిబిల్ నైతిక వ్యాపార పద్ధతులు మరియు క్రమబద్ధం చేసే నిబద్ధతను కొనసాగిస్తుంది.

డిబిల్ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
సి.వి.రావంత్, అడ్వకేట్
అల్లాడి లా చాంబర్స్,
215, లేన్ నెం. 6, ఎమ్మెల్యే కాలనీ,
బంజారాహిల్స్, హైదరాబాద్,
తెలంగాణ-500 034, **9646916666.**

తూనికలు, కొలతల శాఖ తనిఖీలు

కేసముద్రం,మార్చి 24: మండల కేంద్రంలోని వే బ్రిడ్జి కేంద్రాల్లో సోమవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికల కొలతల శాఖ జిల్లా అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని అన్ని వే బ్రిడ్జిలలో 20, 50 కిలోల బాట్లు వేసి తనిఖీ చేశామని తెలిపారు. రైతులు తీసుకొచ్చే వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల వాహనాలను నిలిపి పరిశీలించామ ని తెలిపారు. తూకంలో ఎలాంటి తే డాలు లేవని గుర్తించినట్లు తెలిపారు.

పట్టుదలతో చదవాలి

మహబూబాబాద్ రూరల్: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్న తశిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం రాత్రి ముత్యాలమ్మగూడెం ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

CHANGE OF NAME
★I, **PULLURU VENKATESHWARLU** (Old Name) H.No. 1-114/1. Chintha Nekkonda, Parvathagiri (M), Warangal Rural Dist-506369, T.S. have Changed my name from PULLURU VENKATESHWARLU to **PULLURI VENKATESHWARLU** (New Name) **S/o PULLURU RAMAIAH** for all Purposes.
NTW-000

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

CHANGE OF NAME
★I, **PULLURU SWETHA** (Old Name) H.No. 1-114/1. Chintha Nekkonda, Parvathagiri (M), Warangal Rural Dist-506369, T.S. have Changed my name from PULLURU SWETHA to **PULLURI SWETHA** (New Name) **W/o PULLURI VENKATESHWARLU** for all Purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

'ఉపాధి'లో అవకతవకలు

- 15 విడత సామాజిక తనిఖీలో బట్టబయలు
- చేయని పనులకు బిల్లుల చెల్లింపు
- 29 గ్రామాల్లో నశించిన ప్లాంటేషన్
- సంతకాలు లేకుండానే లక్షల్లో చెల్లింపులు

ప్రజావేదిక సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఆర్డీఏ పీడీ మధుసూదన్‌రాజ్

తొర్రూరు, మార్చి 24 : 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పథకంలో భారీ అక్రమాలు వెలుగుచూశాయి. 15వ విడత సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం తొర్రూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. డీఆర్డీవో పీడీ మధుసూదన్‌రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనిఖీల్లో అవకతవకలు గుర్తించినట్లు తెలిపారు. మస్టర్ల నిర్వహణలో లోపాలు ఉన్నాయన్నా రు. ప్లాంటేషన్ పూర్తిగా ఎండిపోయిందని, చేయని పనులకు బిల్లులు చెల్లించడం, చేసిన పనులకు చెల్లింపులు జరపకపోవడం వంటి అక్రమాలు జరిగాయన్నారు. ఉపాధి పథకం కింద 335 పనులకు రూ. 3,38,50,28 5 వెజ్ చెల్లింపులు, మెటీరియల్ ఖర్చులు రూ.23,56,609, మొత్తం రూ.3,62,06,894 ఖర్చయినట్లు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ కింద 149 పనులకు రూ.28, 051 వెజ్, రూ.7,99,70,428 మెటీరియల్ ఖర్చుమొత్తం రూ.7,99,98,479, మన ఊరు - మనబడిలో 14 పనులకు రూ.1,088 వెజ్, రూ.16,37,535 మెటీరియల్ ఖర్చు మొత్తం రూ. 21,38,623 చెల్లింపులు జరిగాయన్నారు. మొత్తం 498 పనులకు రూ.11,83,43,996 ఖర్చయ్యాయని, ఇందులో రికవరీ చేయాల్సిన మొత్తం రూ.1,62,834 అని తేల్చినట్లు వెల్లడించారు.

ప్రత్యేక గ్రామాల్లో..

గుర్తూరులో రూ.10,30,390 విలువైన బిల్లులు హక్కుదారుల సంతకాలు లేకుండా చెల్లింపులు చేశారు. నర్సరీ పనిదినాలు చేయకుండానే రూ. 3,700 చెల్లింపులు జరిగాయి. మస్టర్ క్లోజ్ అయిన తర్వాత అక్రమంగా రూ.1,816 చెల్లింపులు జరిపారు. వెంకటాపురం గ్రామ పంచాయతీలో 16 ఉపాధి పనులకు ఎక్కడా బోర్డులు పెట్టలేదు. గ్రామంలో 1,586 మొక్క లు పూర్తిగా ఎండిపోయాయి. హక్కుదారుల సంతకాలు లేకుండానే రూ.3,473 చెల్లింపులు చేశారు. చర్లపాలెం గ్రామపంచాయతీలో రూ.28,700 కూలీలకు చెల్లించకపోవడం వల్ల వారు నష్టపోయారు. రూ.5.15ల క్షలు విలువైన బిల్లులు జారీ చేయకపోవడం.. సీసీ రోడ్డు పను ల్లో కూలీలకు పని లేకుండానే అక్రమ బిల్లులు చెల్లింపు చేశారు. తనిఖీల్లో అన్ని గ్రామపంచాయతీల్లోనూ ప్లాంటేషన్ పూర్తిగా నశించడంతోపాటు మస్టర్ల నిర్వహణ లోపించిందని అధికారులు తెలిపారు. హక్కుదారుల సంతకాలు లేకుండా బిల్లులు తీసుకోవడం, చేసిన పనిదినాల కంటే ఎక్కువ దినాలకు బిల్లులు చెల్లించడం వంటి అవకతవకలు జరగడంతో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అంబుడ్స్‌మెన్ బెస్త ఆదాం, డీవీసీ మన్మోహన్‌రెడ్డి, ఎస్ఆర్పీ చెన్నకేశవ్, ఎంపీడీవో పూర్ణచందర్, కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శోకసంద్రంలో కంతాయపాలెం

- కొడుకు, కోడలు, మనుమరాలికి తలకొరివి పెట్టిన తల్లి
- ఊరుఊరంతా కదిలొచ్చి కన్నీరు..
- నివాళులర్పించిన ప్రముఖులు
- తల్లి లక్ష్మికి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

కొడుకు, కోడలు, మనవరాలికి తలకొరివి పెట్టిన తల్లి లక్ష్మి

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు, మార్చి 24 : కొడుకు, కోడలు, మనుమరాలిని కళ్ల ముందే పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఆ తల్లి, ముగ్గురికి తలకొరివి పెట్టింది. సూర్యాపేట జిల్లా బీబీగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తొర్రూరు మండలం కంతాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ (34), ఆయన భార్య రేణుక (28), కుమార్తె రితిక (8) అక్కడికక్కడే మృతిచెందగా, కొడుకు రిషికృష్ణ గాయాలతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. సోమవారం ముగ్గురికి మృతదేహాలు స్వగ్రామానికి రాగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఊరు ఊరంతా శోకసంద్రంలో మునిగిపోయింది. వారిని చూ సేందుకు తరలివచ్చిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. పగ వాడికి కూడా ఈ కష్టం రావొద్దంటూ విలపించారు. 'నాలో ప్రాణం ఉండగానే నా కుటుంబం మొత్తం పో యింది.. నేను ఎవరిని చూసి బతకాలి.. నా కన్న బిడ్డ కు నేనే తలకొరివి పెట్టాలా.. ఎంతటి దురదృష్టవంతురాలిని' అంటూ తల్లి గుండెలవిసేలా రోదించడం ప్రతి ఒక్కరినీ కదిలించింది.

పలువురి పరామర్శ

రవీందర్ కుటుంబ మృతదేహాలు కంతాయపాలెం గ్రామానికి రాగానే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవీందర్, రేణుక, రితిక మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. ఇంతటి విషాదం ఏ కుటుంబానికి రావొద్దన్నారు. తల్లి లక్ష్మికి మనోధైర్యం ఇవ్వాలని, ఆమె ఈ శోకాన్ని దాటుకొని నిలదొక్కుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రవీందర్ కొడుకు రిషి కృష్ణ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తూ, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పరామర్శించిన వారిలో సీనియర్ నాయకుడు పొనుగంటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు బిందూ శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, మణిరాజు, తూర్పాటి రవి, శంకర్, జైసింగ్, అంకూస్, కాలూనాయక్ ఉన్నారు.

బేబక్క ఆశయాలను కొనసాగిద్దాం

కొత్తగూడ, మార్చి 24 : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకురాలు బేబక్క ఆశయాలను కొనసాగిద్దామని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మండల వెంకన్న అన్నారు. కొత్తగూడ మండలంలోని గుండంపల్లి గ్రామంలో బేబక్క స్తూప నిర్మాణ శంకుస్థాపన వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ బేబక్క అనేక నిర్బంధాలు, శుత్రు దాడులను అధిగమించి నమ్మిన సిద్ధాంతం కోసం శ్రమించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, జిల్లా నాయకులు బండి కోటేశ్వర్‌రావు, బుర్కా వెంకన్న, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, రవికుమార్, గుండంపల్లి గ్రామస్తులు దానం నారాయణ, వెంకన్న, బిట్ల నర్సయ్య, బేబక్క కూతుర్లు రమాదేవి, చండి రాణి, కృష్ణవేణి, పద్మ, పాల్గొన్నారు.

20క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

విలువ రూ. 2.22లక్షలు , ఇద్దరిపై కేసు నమోదు

నెల్లికుదురు, మార్చి 24 : అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల నల్లబెల్లం..,రెండు క్వింటాళ్ల పటికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రమేశ్‌బాబు కథనం ప్రకారం.. మండలంలోని రామకృష్ణ హైస్కూల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. నల్లబెల్లం, పటిక దొరకకగా, స్వాధీనం చేసుకున్నారు. వాహన డ్రైవర్‌ను విచారించగా హేమ్లా తండా జీపీ శివారు ఇస్రాతండాకు చెందిన బానోత్ శంకర్ బీదర్‌లో రూ.2.22లక్షల విలువ చేసే 20 క్వింటాళ్ల నల్లబెల్లం(40 బస్తాలు), 2 క్వింటాళ్ల(4 బస్తాలు) పటికను కొనుగోలు చేసి, కురవి మండలం భద్రునాయక్ తండాకు చెందిన మూడ్ జగన్‌కు విక్రయించడానికి తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకొని బానోత్ శంకర్, వాహన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

మహబూబాబాద్ రూరల్ : అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం నాయకుడు సూర్యప్రకాశ్, బహుజన మేధావి వివేక్ అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం రాత్రి పట్టణంలోని వివేకానంద సెంటర్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు కాగడాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నారు. చెడుకు దూరంగా ఉండి అనుకున్న లక్ష్యాలను పట్టుదలతో సాధించాలని సూచించారు. సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో శాంతికుమార్, శ్రీకాంత్, విష్ణు, శివవర్మ, వెంకన్న పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

మరిపెడ : క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పురపాలక సంఘ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ రవి మాట్లాడుతూ.. క్షయవ్యాధి నిర్మూలించడానికి నిరంతరం పెరుగుతున్న ఉద్యమంలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మీకుమారి, సిరి, సాయిశ్రీ, ఝాన్సీ, ఉపేంద్ర, తరణి, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో ర్యాలీ

దంతాలపల్లి : క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో సోమవారం వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. క్షయ నిర్మూలనలో భాగంగా ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, మంగమ్మ, హెల్త్‌అసిస్టెంట్స్ ఏఎన్ఎం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

గార్ల : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మం డల కన్వీనర్ కందునూరి శ్రీనివా స్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆశవర్కర్లు ధర్నా నిర్వహించగా, ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు.

గార్లలో రాస్తారోకో నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు.

సోదర భావం కలిగి ఉండాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 24 : కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావాన్ని కలిగి ఉండాలని కిసాన్ పరివార్ సంస్థ నాయకుడు డాక్టర్ వివేక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఉమర్ పారుక్ మసీదులో ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రంజాన్ పండుగ ముస్లిం కుటుంబాలలో సంతోషాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు, భీమా, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

తొర్రూరు, మార్చి 24 : తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతికుమార్ ఆధ్వర్యంలో సోమవారం బహిరంగవేలం నిర్వహించారు. పశువుల రహదారి, మేకల-గొర్రెల రహదారి మొదలైన విభాగాలకు ప్రారంభ ధర రూ.32లక్షలు కాగా, చివరికి ముత్యాల ఆంజనేయులు అనే వ్యక్తి రూ. 37.32లక్షలు చికెన్ వ్యర్థపదార్థాల సేకరణ వేలాన్ని ప్రసాద్ రూ.1,10,000కు దక్కించుకున్నారు. కబేళాను ప్రణీత్‌కుమార్ రూ.68వేలకు పొందారు. ఇదిలా ఉండగా తైబజార్ వేలం కోసం ఎవరూ ముందుకు రాకపోవడంతో మున్సిపల్ అధికారులు వాయిదా వేశారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. వేలంపాట పారదర్శకంగా నిర్వహించామని, తైబజార్ కోసం మళ్లీ అవకాశం కల్పిస్తామన్నారు.

జీవో 51ని రద్దు చేయాలని వినతి

కురవి : జీవో 51ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీపీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లోజు ఉపేంద్రాచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో గౌస్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రతి నెలా ఒకటిన గ్రీన్‌చానల్ ద్వారా జీతాలు చెల్లించాలని, కారోబార్లకు బిల్ కలెక్టర్లు గా పదోన్నతి కల్పించాలన్నారు. మృతిచెందిన కార్మికులకు కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

ప్రమాదానికి కారణమైన లారీ పట్టివేత

నర్సింహులపేట : పెద్దనాగారం స్టేజీ జీపీ పరిధిలోని హజ్యతండా శివారు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన లారీని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. ఈ నెల 21న ఆటోను లారీ ఢీ కొట్టడంతో ఒకరు మృతిచెందగా, మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ పరారవ్వడంతో 3 రోజులపాటు మరిపెడ, తిరుమలయపాలెం మండలలోని సీసీ కెమెరాలు పరిశీలించారు. ఖమ్మం ప్రాంతంలో లారీని పట్టుకొని సీజ్ చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మిల్లుల్లో కొనుగోళ్లపై నిషేధం విధించాలి

కేసముద్రం, మార్చి 24 : రైతుల పంట ఉత్పత్తులను మార్కెట్‌లో కాకుండా మిల్లుల్లో కొనుగోలు చేయడాన్ని నిషేధించి, కూలీలకు పనికల్పించాలని హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివ్వారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. 'కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను రక్షించుకుందాం' అంటు సోమవారం మార్కెట్ కార్యాలయం ఎదుట కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారులు మిల్లుల వద్ద కొనుగోళ్లు చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని, కూలీలతోపాటు, రైతులు నష్టపోయే అవకాశముందన్నారు. వే బ్రిడ్జి కాంటా ద్వారా తూకంలో మోసం జరిగే అవకాశం ఉందని, వాయిదా పద్ధతిలో కొనుగోళ్లు చేపట్టడం వల్ల కొంతమంది వ్యాపారులు డబ్బులు చెల్లించకుండాపోయే అవకాశం ఉందన్నారు. రైతుల, కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మిల్లుల వద్ద కొనుగోళ్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల వెంకన్న, మంగీలాల్, సింగిరెడ్డి కృష్ణ, నాగేంద్రబాబు, బేతి రాజు, శ్రీను, బండి రాజు, ఐలయ్య పాల్గొన్నారు.

250 గజాల స్థలం కేటాయించాలి..

తొర్రూరు, మార్చి 24 : తెలంగాణ ఉద్యమకారుల చైతన్య సోమవారం తొర్రూరు పట్టణానికి చేరింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టినవిధంగా 250 గజాల స్థలంపై ప్రత్యేక కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, వచ్చే నెల 2న సికింద్రాబాద్‌లో పెద్దఎత్తున ఉద్యమ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమకారులకు హామీ ఇచ్చిన పథకాలను జూన్ 2వ తేదీలోపు అమలు చేయకపోతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకన్న, అనాపురం వెంకన్నగౌడ్, నరసింహారెడ్డి, మల్లయ్య, సాధకర్, వెంకన్న, తొర్రూరు, రాయపర్తి మండలాలకు చెందిన ఉద్యమకారులు పాల్గొన్నారు.

కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 24 : పట్టణంలో పీజీ కళాశాలకు కేటాయించిన స్థలంలో వెంటనే నూతన భవనం నిర్మించాలని డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు శాంతికుమార్, సూర్యప్రకాశ్ అన్నారు. సోమవారం వారు పీజీ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. పీజీ కళాశాలకు సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందిపడుతున్నారని, కళాశాల వచ్చి 13 సంవత్సరాలవుతున్నా రెగ్యులర్ ప్రిన్సిపాల్, సొంత భవనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాలకు భవనం నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో వీరన్న, నిరోష, స్వప్న, అంజలి, రోహిణి పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 24 : ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ సర్వయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెట్టింగ్‌లకు పోయి డబ్బులు పోగొట్టుకొని జీవితాలు ఆగం చేసుకోవద్దన్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు ఈ మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు పిల్లలలో వచ్చే మార్పులను పసిగట్టి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు కూడా పోయే అవకాశం ఉందని తెలిపారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ బెట్టింగ్‌లపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని సీఐ తెలిపారు.

ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

మహబూబాబాద్ రూరల్, మార్చి 24 : ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘాతో అడ్డుకట్ట వేస్తామని ఎస్సీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని షీ టీమ్ మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. మహిళలపై జరిగే నేరాలను పూర్తిగా అరికట్టడంలో షీ టీమ్ కీలకపాత్ర పోషించాలన్నారు.